**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22.09.2018.**

# <u>చనిపోయిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పోలీస్ కమీషనర్</u>

గత కొంత కాలంగా విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా లేక పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు. దీని వలన మరణించిన లేద పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఆ చనిపోయిన మరియు పదవీవిరమణ చేసిన వారి కుటుంబానికి అందించేందుకు గత కొంతకాలంగా హోంగార్డు అసోసియేషన్ ప్రయత్నిస్తోన్న విషయం విదీతమే.

ఈ నేపథ్యంలో విజయవాడ నగరంలో 25 సంవత్సరాల పాటు హోంగార్డుగా విధులు నిర్వహించిన శ్రీ చాగంటి రాము(హెచ్.జి-174) ది.26.01.2018వ తేది గుండె పోటుతో మృతి చెందగా, తన భార్య అయిన శ్రీమతి చాగంటి నాగమ్మకు రూ.3,96,400/- నగదు కలిగిన చెక్కును పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి చేతులు మీదగా పోలీస్ కమీషనర్ కార్యలయంలో ది.22.09.2018న అందజేయడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ కాంతీ రాణా ఐపిఎస్, లా అండ్ ఆర్డర్-1 డి.సి.పి శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, క్రైమ్ డి.సి.పి శ్రీమతి రాజకుమారి ఐపిఎస్ మరియు హోంగార్డు ఏసిపి శ్రీ రామకృష్ణ, హోంగార్డు ఆర్.ఐ శ్రీమతి ఆర్.సిరీషా తదితరులు పాల్గొన్నారు.

-- xx --